క్లుప్తంగా

విదేశీయుల సందడి



అయిజ: మండలంలోని వెంకటాపురంలో విదేశీయులు సందడి చేశారు. అక్కడ ఉన్న కోతులను కెమెరాలలో బంధించారు. అదే విధంగా వానరాలకు ఆహారం అందించారు. సంబరపడుతూ సంతోషం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ చల్లాను కలిసిన నాయకులు



అలంపూర్: హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి మందా జగన్నాథంను నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని కలిసిన వారిలో మానవపాడు, ఇటిక్యాల, అయిజ మండలాలకు చెందిన నాయకులు పల్లెపాడు శంకర్ రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆత్మలింగారెడ్డి కలిసిన వారిలో ఉన్నారు. అదేవిధంగా అలంపూర్ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీని కలిసి నిత్య అన్నదాన సత్రం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు.

విద్యార్థులకు మెరుగైన బోధన

మల్దకల్: విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఇమ్మానియేల్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని హైస్కూల్‌లో ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందని, విద్యార్థులకు చదువు పట్ల ఉన్న భయాన్ని తొలగించాలని కోరారు. కార్యక్రమంలో ఆంజనేయులు, ప్రసూన, హాజీపాషా, తిమ్మప్ప, శ్రీకాంత్, రాజేష్, హరిప్రియ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ఉంటాం



మానవపాడు: వరదబాధితులకు అండగా ఉంటామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలతో నష్టపోయిన బాధితులకు చేయూతనిచ్చేందుకు గురువారం గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి విరాళాలు సేకరిస్తామన్నారు. ప్రజలు మానవతాదృక్పథం సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రఫీ, రవి, మద్దిలేటి, రాజు, పరుశరాముడు, మదన్మోహన్, అలిపీర తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

అలంపూర రూరల్: మండలంలోని భీమవరం గ్రామ శివారులోని సాగు చేసిన పంటలను, నమోదును బుధవారం ఏఓ అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పత్తికి సోకే తెగుళ్ల నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారుఉ. ఈనెల 4వ తేదీ వరకు రైతుబీమాకు అవకాశం ఉందని పేర్కొన్నారు.

చెరువు మరమ్మతు



మల్దకల్: మండలంలోని ఎల్కూరు చెరువును బుధవారం జలవనరుల శాఖ అధికారులు పరిశీలించారు. ఇటీవల చెరువు కట్టకు చిన్నపాటి రంధ్రం ఏర్పడి పగుళ్లు రావడంతో గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో జలవనరులశాఖ ఈడీ వెంకటేశ్వరరావు, డీఈ ఇమ్మానియేల్‌లు ఎల్కూరు చెరువు కట్టను పరిశీలించి మరమ్మతు చేపట్టారు. సర్పంచ్ రాధ, జలవనరుల శాఖ అధికారులు మాణిక్యరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలి

ఉండవెల్లి: మండలంలోని తక్కశిలలో ఇటీవల కురిసిన వర్షాలు ఇళ్లు కూలిన బాధితులను ఆదుకోవాలని సీపీఎం నాయకుడు మద్దిలేటి డిమాండ్ చేశారు. బుధవారం గ్రామంలో బాధిత మహిళలకు ఆయన పరామర్శించారు. బాధితులకు తక్షణమే రూ.50 వేల నగదును అందజేయాలని కోరారు. రాజు, వెంకటేశ్వర్లు, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనమే లక్ష్యం..

- ముమ్మరంగా హరితహారం
- ఊరూరా నాటుతున్న మొక్కలు

మానవపాడు: తెలంగాణ ప్రభుత్వం పచ్చదనమే లక్ష్యంగా ముందుకు వెళ్తోంది. అడవుల శాతం పెంచేందుకు ప్రభుత్వం హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఊరూరా మొక్కలు నాటేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ పంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలు పెంచుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో ఖాళీస్థలాలు, రోడ్ల పక్కన, పాఠశాలలో గుంతల తవ్వకం పూర్తి చేశారు. భారీ వర్షాలు కురవడంతో ఉపాధిహామీ కూలీలు మొక్కలు నాటుతున్నారు.

మండలంలో 50 వేలు మొక్కలు

మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో 50208 మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్ణయించారు. అమరవాయి 3800, బోరవెల్లి 4400, చంద్రశేఖర్‌నగర్ 2200, చండూరు 4000, చిన్నపోతులపాడు 1200, చెన్నిపాడు 3200, గోకులపాడు 800, జల్లాపురం 4200, కలుకుంట్ల 3100, కొర్విపాడు 4800, మద్దూరు 2400, మానవపాడు 6600, నారాయణపురం 3400, పల్లెపాడు 3000, పెద్దఆముదాలపాడు 2000, పెద్దపోతులపాడు 1108 మొక్కలను ప్రతి గ్రామ పంచాయతీ ఆవరణంలో హరితహర లక్ష్యాలను నిర్ణయించి మొక్కలను నాటే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.



మొక్కకు నీరుపోస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి(ఫైల్)

నాటే మొక్కలు..

నెమలినారా, అల్లోనేరుడు, టిక్కోమో, అల్లోనేరేడు, సీతాఫలం, వేప, చీమతంగేడు, కానుగ, చింత, జువ్వి, తెల్లబుద్ధి, మహోగాని, బురుగు, మర్రి, పెల్తోరామ్, స్పలోడియా, గుల్‌మోహర్ తదితర మొక్కలు ఆయా గ్రామ పంచాయతీల వారీగా నాటుతున్నారు.

మొక్కల సంరక్షణకు చర్యలు



పాఠశాలలు, ఆలయాలు, ఇతర ఖాళీస్థలాల్లో మొక్కలు నాటేందుకు ఉపాధిహామీ కూలీల గుంతలు తీసి మొక్కలు నాటుతున్నారు. బాధ్యతగా మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకుంటాం. చెట్ల వల్ల కలిగే లాభాలను గ్రామస్తులు అవగాహన కల్పించాం.

– లక్ష్మీదేవి, సర్పంచ్, మద్దూరు

మానవాళికి మొక్కలే ఆధారం



మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం. ప్రతి గ్రామ పంచాయతీ ఆవరణంలో విరివిగా మొక్కలను నాటేలా అధికారులు చర్యలు చేపట్టాలి. నాటిన మొక్కలకు ట్రీగార్డులను ఏర్పాటు చేయాలి. మొక్కలను కాపాడే బాధ్యత అందరిపై ఉంది.

– ఆత్మలింగారెడ్డి, సర్పంచ్, కలుకుంట్ల

నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుంటాం

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటుతాం. గ్రామాల్లో సర్పంచ్‌లకు, కార్యదర్శులకు ప్రజలు సహకరించాలి. మొక్కల పెంపకంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. దాదాపు 50 వేల మొక్కలను నాటిస్తున్నాం. ఇప్పటికే గుంతలను తవ్వి, మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాం. వర్షాలు కురుస్తుండటంతో మొక్కలు నాటే కార్యక్రమం వేగవంతం చేశాం.

– రమణరావు, ఎంపీడీఓ, మానవపాడు

ఆర్టీసీ ఉద్యోగుల కల సాకారం

గద్వాల రూరల్: ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేస్తూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో ఆర్టీసీ ఉద్యోగుల కల సాకారం అయ్యిందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి ఆయన సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్‌లను పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపోలో పని చేసే డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన హోంగార్డులు

జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని బుధవారం గద్వాలకు చెందిన హోంగార్డులు కలిసి సమస్యలను విన్నవించారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్‌అసిస్టెంట్లు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఆర్టీసీ డీఎం మంజులారెడ్డి ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లర్నింగ్ లైసెన్సు సర్టిఫికెట్లను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలో 108, 102 అంబులెన్సులను ప్రారంభించారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గట్టు: మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన జెంగిటి రమేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఎంపీపీ విజయ్‌కుమార్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బల్గెర హనుమంతునాయుడు, సర్పంచ్ సిద్ధి రామప్ప, రామకృష్ణారెడ్డి, బస్వరాజు, నీలకంఠం, రాము, నర్సింహులు, ఆనంద్ ఉన్నారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



గేదెకు టీకా వేస్తున్న పశువైద్య సిబ్బంది

అయిజ: మండలంలోని యాపదిన్నె, రాజాపురంలో ఆవులు, గేదెలు, ఎద్దులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు బుధవారం వెటర్నీ అసిస్టెంట్ సర్జన్ స్వరూపరాణి వేశారు.

ఉండవెల్లి: పశువులకు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని వెటర్నరీ పశువైద్యాధికారి శిరీష అన్నారు. మండలంలోని మండల కేంద్రం, మారమునగాల, బొంకూరు గ్రామాల్లో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మొత్తం 114 ఆవులకు, 164 గేదెలకు, ఎద్దులకు టీకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ సేవలో యువత ముందుండాలి



అలంపూర్: సమాజ సేవలో యువత ముందుండాలని సమసమాజ సేవా ట్రస్టు ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌కు ట్రస్టు ఆధ్వర్యంలో ఐదు ట్యూబ్‌లైట్లను వార్డెన్ సుజాతకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి ఏమేలమ్మ, డైరెక్టర్లు నందు, వెంకట్రామయ్య శెట్టి, అబ్దుల్ హాక్, వెంకటస్వామి, రాజు తదితరులు ఉన్నారు.

హైకోర్టు ఆదేశాలను అమలు చేయండి



అలంపూర్: రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. పట్టణంలోని కేవీపీఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 15లోగా ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మన్, సభ్యులను నియమించాలన్నారు. వెంకటస్వామి, నాగరాజు, అయ్యప్ప తదితరులు ఉన్నారు.

ఎస్‌ఐని కలిసిన చైర్‌పర్సన్

అలంపూర్ రూరల్: ఎస్ఐ మడుగు రమేష్‌ను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పూలబొకె ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

మహిళ అదృశ్యం



కేటీదొడ్డి: మహిళ అదృశ్యమైన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాతపాలెంలో చాకలి లక్ష్మి, నరేష్ దంపతులు నివసిస్తున్నారు. సోమవారం భర్త భార్యను మందలించాడు. దీంతో అదేరోజు అర్ధరాత్రి ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఎంతకీ తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో బుధవారం చాకలి లక్ష్మి తండ్రి రంగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

విద్యార్థులకు అవగాహన



అలంపూర్ రూరల్: మండలంలోని క్యాతూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణపై బుధవారం పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు పాల్గొన్నారు.

రాగి జావ పిండి పంపిణీ

గట్టు: మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే రాగి జావకు సంబంధించిన పిండి, బెల్లం ఎంఈఓ కొండారెడ్డి ఆయా పాఠశాలల హెచ్ఎంలకు అందజేశారు. బుధవారం ఎంఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు ఓబులేష్, ఎమినానాయక్, కుర్మయ్య, సీసీ ఊసేనప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి



అయిజ: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకటయ్య జయంతి వేడుకల పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశ పతాక రూపకర్త పింగళి వెంకయ్యని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు భీమసేనరావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు ప్రదీప్‌కుమార్, భగత్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు వెంకటేష్, జిల్లా చేనేత కో కన్వీనర్ శివన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

అలంపూర్: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మాంటిస్సోరి విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ శివనాయుడు తెలిపారు. పట్టణంలోని పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఉదయ్, భరత్ రాజ్‌లు గత నెల 31వ తేదీన జిల్లా కేంద్రంలోని స్టేడియంలో నిర్వహించిన 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరు ఈ నెల 7వ తేదీన వరంగల్ జిల్లా హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు హాజరవుతారని పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, కరస్పాండెంట్ రవి ప్రకాశ్ అభినందించారు.

పందుల అపహరణ: కేసు నమోదు

ఎర్రవల్లిచౌరస్తా: పందులు అపహరణకు గురైన సంఘటన ఇటిక్యాల మండలంలోని షాబాద్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ అశోక్ బాబు వివరాల ప్రకారం షాబాద్ గ్రామానికి చెందిన సవరన్న పందుల గుంపును మంగళవారం రాత్రి షెడ్‌లో ఉంచారు. అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు 30 పందులను ఎత్తుకెళ్లారు. దీంతో బాధితుడు బుధవారం పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

విద్యావికాసానికి తొలిమెట్టు

అయిజ: ప్రభుత్వం చేపట్టిన ఎఫ్ఎల్ఎన్ విద్యా వికాసానికే తొలిమెట్టని ఎంఎన్ఓ శివ శంకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 8 వతేదీ వరకు మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు.

పాఠశాలకు కుర్చీల వితరణ



మానవపాడు: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1996 వ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం హెచ్ఎం చంద్రశేఖర్ కు ఎనిమిది కుర్చీలను వితరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మన్న, శ్రీనివాసులు, పూర్వ విద్యార్థులు అశోక్, అలీం, రంగ, రాముడు, మద్దిలేటి, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం



ఇటిక్యాల మండలం వల్లూరులో మాట్లాడుతున్న ముసాయిదాబేగం



గద్వాలలోని అనంతపురంలో..

గద్వాల అర్బన్: తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యమని సీడీపీఓ హేమలత అన్నారు. బుధవారం మండలంలోని అనంతపురంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మహిళలకు తల్లిపాలతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రసవం అయిన గంటలోపే ముర్రుపాలు పట్టిస్తే శిశువులకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బిడ్డకు ముర్రుపాలు తప్పనిసరి

ఎర్రవల్లిచౌరస్తా: పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి ముర్రుపాలు తప్పకుండా తాగించాలని జిల్లా సంక్షేమ అధికారి ముసాయిదాబేగం అన్నారు. బుధవారం ఇటిక్యాల మండలంలోని వల్లూరులో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంధ్య ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ముర్రుపాలతో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. సీడీపీఓ సుజాత, కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

రాజోళి: మండల కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు వైద్య సిబ్బంది తల్లిపాల ప్రాధాన్యం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అయిజ: మండంలోని ఉత్తనూరులో బతల్లిపాల ప్రాముఖ్యతను పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ విష్ణు వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యర్తలు, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

మల్దకల్: మండలంలోని నాగర్‌దొడ్డి, తాటికుంట, విఠలాపురం, మల్దకల్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సర్పంచుల అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ కమలాదేవి హాజరై మాట్లాడారు. తల్లిపాలతో బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని పేర్కొన్నారు. సర్పంచ్‌లు యాకోబు, సువార్తమ్మ, ఆంజనేయులు, పురుషోత్తంరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, నాగరాణి, బాలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు మహేశ్వరమ్మ, లక్ష్మీరంగమ్మ, పుష్పమ్మ, వనజాక్షి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

అలంపూర్ రూరల్: మండలంలోని క్యాతూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలోని సబ్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు శ్యామల దేవి, సురేఖ, సువర్ణకుమారి, విజయలలిత, హైమావతి, సులోచన, లీలమ్మ, విజయ అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పంట వివరాలు నమోదు

మానవపాడు: క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని వ్యవసాయ సహాయ సంచాలకులు సక్రియనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని చెన్నిపాడు, మానవపాడు, గోకులపాడు తదితర గ్రామాలలో ఆన్‌లైన్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2023 సీజన్‌కు సంబంధించి సాగుచేసిన పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. కంది పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఏఈఓలు మణిప్రకాశ్, వెంకటేష్, రైతులు దామోదర్‌రెడ్డి, రాముడు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలు ఇస్తున్న సక్రియానాయక్

ఆదర్శ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతాం

అలంపూర్: నియోజకవర్గంలోని మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహం అన్నారు. పట్టణంలో రూ.1.50 కోట్లతో మున్సిపల్ భవన నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో కొత్త భవనాల నిర్మాణం, పట్టణ సుందరీకరణ, పచ్చదనం పనులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు ఉన్నారు.

హోంగార్డుల సమస్యలు పరిష్కరించండి

హోంగార్డుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని హోంగార్డులు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహంను కలిసిన వినతి పత్రం అందజేశారు. జిల్లాలో 164 మంది హోంగార్డులు పని చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో హోంగార్డులు ఉన్నారు.

కానిస్టేబుల్ అభ్యర్థుల వినతి

మండలంలోని అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపులో ఎమ్మెల్యే అబ్రహంను కానిస్టేబుల్ అభ్యర్థులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జీఓ 46ను రద్దు చేయాలని వినతిపత్రం అందజేశారు.



మానవపాడులో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వీఎం అబ్రహం

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

మానవపాడు: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వీఎం అబ్రహం అన్నారు. బుధవారం మండలంలోని ఏ.బుర్దిపాడులో సీసీ రోడ్లు, వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతులకు 24గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఏ.బుర్దిపాడు గ్రామంలో రూ.70 లక్షల అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విరూపాక్షిరెడ్డి, మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు గొల్ల వెంకట్రాములు, రామకృష్ణారెడ్డి, మురళీధరెడ్డి, ఎంపీటీసీ భారత్‌భూషణ్‌రెడ్డి, కాంతారెడ్డి, శంకర్‌గౌడ్, అయ్యన్న, మహ్మద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన



అలంపూర్‌లో ఒంటికాలుపై నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

అలంపూర్: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం ఒంటికాలుపై నిల్చొని వినూత్న నిరసన చేపట్టారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ వారికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు ఏమెలమ్మ, లక్ష్మీదేవి, లాలన్న, శివానందు, మద్దిలేటి, రమేష్ తదితరులు ఉన్నారు.

శాంతినగర్: వడ్డేపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు మధు, కార్మికులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెంపు

శాంతినగర్: ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాలు పెంపొందుతాయని ఎంపీడీఓ రవీంద్ర అన్నారు. వడ్డేపల్లి మండలంలోని జూలెకల్‌లో కమ్యూనిటీ మురుగు నీటి గుంత మార్క్ అవుట్‌ను ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామంలో రెండు ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఎంపీఓ తిరుపతన్న, ఏపీఓ విజయలలిత, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచ్ కృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ మహేశ్వర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ దర్శన్, రాజ్‌కుమార్‌లు ఉన్నారు.



మురుగునీటి గుంత నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సామాజిక తనిఖీ



అలంపూర రూరల్: పట్టణంలోని మహిళ సమైక్య భవన ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక బుధవారం నిర్వహించారు. మండలంలోని ఉపాధి హామీ పథకంలో భాగంగా 14 గ్రామాల్లో గత సంవత్సరం జనవరి నుంచి మార్చి 2023వ సంవత్సరం వరకు జరిగిన పనులపై తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ ఉమాదేవి, ఎంపీడీఓ గోవిందరావు, ఎంపీపీ బేగం, విజిలెన్స్ అధికారి శ్రీనివాస్, ఎస్ఆర్‌పీ సురేందర్, జమ్మన్న, ఏపీఓ, కార్యదర్శులు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

గట్టు: పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎంపీపీ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లిలో రూ.10 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక పాఠశాల ప్రహారీకి ఆయన భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణగౌడ్, మాజీ ఎంపీటీసీ బుడ్డప్ప, కొత్తపల్లి వార్డు సభ్యులు మల్లేష్, నాయకులు శివప్ప, నర్సింహులు, నాగేష్, మల్లేష్, రమేష్, రవిచంద్ర, నాగరాజు పాల్గొన్నారు.

